

కాటారం : ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మహదేవపూర్ : ప్రచారం చేస్తున్న ముస్లిం నాయకులు

# గ్రామాల్లో ఉత్సాహంగా బీఆర్ఎస్ ప్రచారం

- కారు గుర్తుకు ఓటేసి పుట్ట మధును గెలిపించాలని ప్రజలకు వినతి
- సానుకూలంగా స్పందిస్తున్న జనం

మహదేవపూర్, నవంబర్ 20 : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం గడపగడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. మ్యానిఫెస్టో, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించారు. మ్యానిఫెస్టో ప్రతులను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు శ్రీపతిబాపు, పద్మా రవీందర్‌రెడ్డి, నాగుల లక్ష్మారెడ్డి, కిష్టయ్య, కురుసం సత్య, చిన్న మల్లయ్య, ఇమ్మడి శెట్టి మల్లక్క, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, బీఆర్ఎస్ మహిళా డివిజన్ అధ్యక్షురాలు కేదారి గీత, కాళేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మహిళా మండల అధ్యక్షురాలు స్వప్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వీ జక్కయ్య, పట్టణ అధ్యక్షుడు కూరతోట రాకేశ్, మండల యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, సీనియర్ నాయకులు అన్కారీ ప్రభాకర్, తడకల రమేశ్, శ్రీహరి, తలారి గట్టయ్య, యూత్ పట్టణ అధ్యక్షుడు రేవెళ్లి రాజశేఖర్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సాజిద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మైనార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతులు పంపిణీ చేస్తూ అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించారు. పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాటారంలో..

కాటారం : మండలంలోని గంగారం, ధన్వాడ, విలాసాగర్, చిదినెపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. మండల అధ్యక్షుడు తోట జనార్దన్ ఆధ్వర్యంలో గడప గడపకూ వెళ్లి పార్టీ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య, మండల ఉపాధ్యక్షుడు తోట రాంచందర్, ఎస్సీ సెల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు తైనేని సతీష్, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు రాజబాబు, నాయకులు దుర్గం తిరుపతి, బొడ్డు రాజబాపు, శ్రీలక్ష్మీ చౌదరి, బొల్లం రజిని, కొమురయ్య, కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వాసుకే యాదవ్

## బీసీ బిడ్డ పుట్ట మధును గెలిపించాలి

### బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్

మహదేవపూర్, నవంబర్ 20 : బీసీ బిడ్డ పుట్ట మధును రానున్న భారీ మెజార్టీతో గెలిపించాలని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 యేండ్లుగా మంథనిలో అగ్రవర్ణాలు అధికారం చేపట్టి అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. బహుజన సేన బీసీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, బీసీ సంఘం భూపాలపల్లి అధ్యక్షుడు విజయగిరి దేవేందర్, స్థానిక సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ , మంథని డివిజన్ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత బాయి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్కారీ ప్రభాకర్, అన్కారీ ప్రకాశ్, తడకల రమేశ్, వెంకటస్వామి, అలీంఖాన్, పట్టణ అధ్యక్షుడు కూరతోట రాకేశ్, డివిజన్ యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, ఉపాధ్యక్షుడు చందు, పట్టణ యూత్ అధ్యక్షుడు రాజశేఖర్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మల్లారంలో ప్రచారం చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

### మల్హర్‌లో..

మల్హర్ : మంథని బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని మల్లారంలో బీసీ కుల సంఘాలు ఇంటింటా ప్రచారం నిర్వహించాయి. బీసీ బిడ్డ పుట్ట మధూకర్‌ను గెలిపిస్తే ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటారన్నారు. అన్ని వర్గాలకు అండగా ఉంటున్న పుట్ట మధుకు ఓటెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా సంఘం నాయకులు విజయగిరి సమ్మయ్య, బీసీ సంఘం మండల సీనియర్ నాయకులు అనుపెద్ది రాంబాబు, కేశవ్, రవి, రాజు, సురేశ్, సాగర్, సదానందం, లక్ష్మయ్య, రాజయ్య, రమేశ్, ఐలయ్య, శ్రీనాథ్, రమణయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'పది'లో ఉత్తమ ఫలితాలను సాధించాలి

### డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య

చిట్యాల, నవంబర్ 20 : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య సూచించారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను సందర్శించారు. టెన్త్ విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలను అందజేశారు. ఫలితాల్లో జయశంకర్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా హెచ్ఎంలు ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. విద్యార్థులను సంసిద్ధులను చేయాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులు వంద శాతం హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిసెంబర్ నాటికి సిలబస్ మొత్తం పూర్తి చేసి, రివిజన్ చేయాలని ఆదేశించారు.



విరాళం అందిస్తున్న పున్నం చందర్‌రావు

## పెద్దమ్మతల్లి గుడికి రూ. లక్ష విరాళం

మొగుళ్లపల్లి, నవంబర్ 20 : మండల కేంద్రానికి చెందిన ఎర్రబెల్లి జనార్దన్‌రావు జ్ఞాపకార్థం ఆయన భార్య భారతి, సోదరులు ఎర్రబెల్లి పున్నం చందర్‌రావు, కోటేశ్వర్‌రావు పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ. లక్ష విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో రాయిశెట్టి రమేశ్, దేవునూరి సాంబయ్య, చెక్క సాంబయ్య, నీరటి మహేందర్, దేవునూరి కుమారస్వామి, బోళ్ల సాంబమూర్తి, నరేశ్, తిరుపతి, వనం ఓదెలు పాల్గొన్నారు.

## ఎంపీపీపై అవిశ్వాసానికి తీర్మానం

రేగొండ, నవంబరు 20 : రేగొండ ఎంపీపీ పున్నం లక్ష్మిపై అవిశ్వాసం పెట్టడానికి12 మంది ఎంపీటీసీలు తీర్మాన పత్రాన్ని భూపాలపల్లి ఆర్డీవో రమాదేవికి సోమవారం అందజేశారు. ఎంపీపీ బీఆర్ఎస్‌లో గెలిచి ఎంపీపీ అయ్యారు. కానీ 15 రోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరారు. మండలంలో మొత్తం 17 ఎంపీటీసీ స్థానాల్లో15 బీఆర్ఎస్ వారే కావడంతో ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల మరో ముగ్గురు ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరారు. మిగతా 12 మంది ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఐలి శ్రీధర్ గౌడ్, హమీద్, శనిగరం వెంకన్న, కే ప్రతాప్‌రెడ్డి,గండు కుమార్, జే రమేశ్ పాల్గొన్నారు.



ఎంపీపీపై అవిశ్వాస తీర్మాన పత్రాన్ని ఆర్డీవోకు అందిస్తున్న ఎంపీటీసీలు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

పలిమెల, నవంబర్ 20 : మండల కేంద్రంతో పాటు పంకెన, సర్వాయిపేట, నీలంపల్లి పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకుడు సీఎస్ శ్రీధర సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు అదేశించారు. పోలింగ్ కేంద్రాల్లోని వసతులు, చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఎంపీడీవో ప్రకాశ్‌రెడ్డి, ఎస్సై తమాషారెడ్డి, ఆర్ఐ పాల్గొన్నారు.

## రామప్పలో కార్తీక సందడి

వెంకటాపూర్, నవంబర్ 20 : మండలంలోని రామప్ప దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. కార్తీక మొదటి సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు, అయ్యప్ప స్వాములు, పర్యాటకులు పాల్గొని రామలింగేశ్వరుడికి అభిషేకాలు, అర్చనలు చేశారు. ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమమాశంకర్‌లు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు మారేడు చెట్టుకింద దీపాలు వెలిగించారు.

## పాఠశాలలో స్వయంపాలన

మహదేవపూర్, నవంబర్ 20 : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో సోమవారం స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్యూపిల్ టీచర్లకు హెచ్ఎం జీ సత్యం, ఉపాధ్యాయులు బొల్లం సతీశ్ అభినంధించారు.

## ఒకరికి గాయాలు

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 20 : మండలంలోని చొక్కాల గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. ముకునూరు పాలెం గ్రామానికి చెందిన పొట్ల నర్సింహారావు చొక్కాల గ్రామ సమీపంలో బైక్‌పై వస్తూ రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. అతడిని గ్రామస్తులు ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## వాంటెడ్ మావోయిస్టుల పోస్టర్లు విడుదల

వాజేడు, నవంబర్ 20 : మావోయిస్టుల ఆచూకీ కోసం పోలీసులు వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మావోయిస్టుల సమాచారం అందించిన వారికి తగిన ప్రోత్సాహకం ఇస్తామంటూ సోమవారం ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలు ప్రధాన కూడళ్లలో మావోయిస్టుల ఫొటోలున్న పోస్టర్లను అతికించారు. ఈ ఫొటోల్లో ఉన్న వారిని గుర్తించి సమచారం అందించిన వారికి తగిన ప్రోత్సాహం అందించడంతో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోస్టర్లలో పేర్కొన్నారు.

## మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

మహదేవపూర్, నవంబర్ 20 : మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని ఎన్కపల్లిలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా తనిఖీలు చేశారు. అనంతరం గ్రామంలో గ్రామస్తులు, యువకులతో ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రానున్న ఎన్నికల దృష్ట్యా మావోయిస్టులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఎలక్షన్ నేపథ్యంలో సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని సూచించారు. నిషేధిత మత్తు పదార్థాలు విక్రయించొద్దన్నారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ కిరణ్ కుమార్, సీఆర్పీఎఫ్ కమాండెంట్, ఎస్సై రాజ్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

ములుగురూరల్, నవంబర్ 20 : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన మల్లంపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లంపల్లికి చెందిన చిట్టిరెడ్డి రవీందర్‌రెడ్డి(60) ఆదివారం రాత్రి 7 గంటలకు ఇంటి నుంచి షాపునకు నడుచుకుంటూ వెళ్తుండగా జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఎంజీఎంకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



భూపాలపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్ఓ మధుసూదన్

## భూపాలపల్లి పీహెచ్‌సీ తనిఖీ

కృష్ణకాలనీ, నవంబర్ 20 : భూపాలపల్లిలోని కారల్ మార్క్స్ కాలనీలోని పీహెచ్‌సీ, లక్ష్మీనగర్‌లోని ఉప ఆరోగ్య కేంద్రాలను సోమవారం డీఎంహెచ్‌వో మధుసూదన్ తనిఖీ చేశారు. డీఎంహెచ్ఓ రికార్డులు పరిశీలించి, సూచికల ఆధారంగా ఏఎన్ఎంలు చేస్తున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, అవసరమైతే జిల్లా ప్రధాన ఆసుపత్రికి రెఫర్ చేయాలని సూచించారు. వార్డుల్లో ఆశ కార్యకర్తల ద్వారా ప్రజల అనారోగ్య పరిస్థితులను తెలుసుకొని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సేవలందించాలని ఆదేశించారు. కాలనీల్లో డ్రైడే నిర్వహించాలన్నారు. టీబీ, మలేరియా, డెంగ్యూ బాధితులకు మందులు అందించి, వారు సమయానికి మందులు వాడేలా ఆశ కార్యకర్తలతో అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులకు ప్రతినెల అవసరమైన మందులు అందిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకోవాలన్నారు. దవాఖానల ఆవరణలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉమాదేవి, రోహిణి, సీహెచ్ఓ రాజయ్య, సూపర్‌వైజర్ బృంద, ఏఎన్ఎంలు రోజా, సాయిసుధ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.